# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 03.08.2025 | 24 క్యారెట్లు 10,135.00 | కిలో వెండి 1,23,000 | 31 °C | సంపుటి:3 | సంచిక:216

www.vishalabharati.com


## ఆటో డ్రైవర్‌కు పదేళ్ల జైలు శిక్ష



- రేప్ కమ్ పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు
- శిక్ష విధించిన ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ జడ్జ్
- ప్రేమ పేరుతో నిందితుడు అశోక్ వల వేసి సినిమాకు తీసుకెళ్లి పెళ్లి చేసుకుంటా అని నమ్మబలికి బలవంతంగా శారీరక దాడి

2 లో

## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు



మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా కేసులో కీలక పరిణామం

- మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు
- ఆగస్టు 21 లోపు కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని న్యాయస్థానం స్పష్టం
- ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది
- కొండా సురేఖ, ఫోన్ ట్యాపింగ్ కేసు, నటి సమంత విడాకులు వంటి అంశాలపై విమర్శలు
- రానున్న రోజుల్లో ఈ కేసు ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ.. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 21 లోపు కేసు నమోదు చేసి.. నోటీసులు జారీ చేయాలని

.. మిగతా 2 లో

## ఇక వారి పని పడదాం.. వదిలేది లేదు



- తెలంగాణలో రాజకీయం కొత్త మలుపు తీసుకుంటోంది
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు
- మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది
- ఇప్పుడు స్పీకర్ తీసుకునే నిర్ణయం పైన ఎమ్మెల్యేల భవితవ్యం ఆధార పడి ఉంది
- కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో జయభేరి మోగిస్తుందని కేసీఆర్ వ్యాఖ్యానించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలో రాజకీయం కొత్త మలుపు తీసుకుంటోంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఇప్పుడు స్పీకర్ తీసుకునే నిర్ణయం పైన ఎమ్మెల్యేల భవితవ్యం ఆధార పడి ఉంది. అటు కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానికి చేరటంతో తదుపరి

.. మిగతా 2 లో

## నారా లోకేష్‌ని గట్టిగా టార్గెట్ చేసిన భట్టి విక్రమార్క..!



మాజీ మంత్రి కేటీఆర్, నారా లోకేష్‌ని కలిశారు అనేది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభ్యంతరం

- స్పందించిన కేటీఆర్ తాను కలవలేదనీ కలిస్తే తప్పేంటని ప్రశ్నించారు
- తాజాగా శుక్రవారం బనకచర్లపై మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు
- శనివారం డీసీఎం భట్టి విక్రమార్క చాలా సీరియస్ అయ్యారు
- అసలు కేటీఆర్, లోకేష్ మధ్య ఏం చర్చ జరిగిందో తేలాలి అన్నారు
- కేటీఆర్ చెప్పడం వల్లే.. లోకేష్ వ్యాఖ్యలు చేశారని అన్నారు
- ఇలా.. తెలంగాణలో కూడా నారా లోకేష్ ప్రస్తావన ఎక్కువైపోయింది

2 లో

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మాజీ మంత్రి కేటీఆర్, నారా లోకేష్‌ని కలిశారు అనేది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభ్యంతరం. ఇటీవల ఈ అంశంపై స్పందించిన కేటీఆర్.. తాను కలవలేదనీ.. కలిస్తే తప్పేంటని ప్రశ్నించారు. తాజాగా శుక్రవారం బనకచర్లపై మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు చేయగానే.. శనివారం డీసీఎం భట్టి విక్రమార్క చాలా సీరియస్ అయ్యారు. ఆయన నారా లోకేష్‌కి కౌంటర్ ఇస్తూనే.. అసలు కేటీఆర్, లోకేష్ మధ్య ఏం చర్చ జరిగిందో తేలాలి అన్నారు. కేటీఆర్ చెప్పడం వల్లే.. లోకేష్ వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఇలా.. తెలంగాణలో కూడా నారా లోకేష్ ప్రస్తావన ఎక్కువైపోయింది.

## ఢిల్లీలో రేవంత్ డ్రామాలు: ఈటల



- హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా
- ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు
- విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు
- బీఆర్ఎస్ హయంలో బీసీ శాతం 23కు పడిపోయింది
- రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం
- రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని,

.. మిగతా 2 లో

## క్రీడల్లో ప్రపంచంతో పోటీ పడదాం: సీఎం రేవంత్ రెడ్డి



- క్రీడల్లో రాష్ట్ర యువత ప్రపంచంతో పోటీ పడాలనేదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు
- చదవుతో పాటు ఆటల్లో రాణించే పిల్లల్ని ప్రోత్సహించేలా నూతన క్రీడ విధానం
- ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే కేంద్రం విధానాలకు అనుగుణంగా రాష్ట్రం ప్రణాళికలు
- స్పోర్ట్స్ కాంక్లేవ్ తొలి ఎడిషన్‌ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు
- తెలంగాణ క్రీడల్లో ప్రపంచ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం నిరంతరంగా కృషి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** క్రీడల్లో రాష్ట్ర యువత ప్రపంచంతో పోటీ పడాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా చదవుతో పాటు ఆటల్లో రాణించే పిల్లల్ని ప్రోత్సహించేలా

.. మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
03.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



- తెలంగాణలో రాజకీయం కొత్త మలుపు తీసుకుంటోంది
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు
- మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది
- ఇప్పుడు స్పీకర్ తీసుకునే నిర్ణయం పైన ఎమ్మెల్యేల భవితవ్యం ఆధార పడి ఉంది
- కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో జయభేరి మోగిస్తుందని కేసీఆర్ వ్యాఖ్యానించారు

# నారా లోకేష్‌ని గట్టిగా టార్గెట్ చేసిన భట్టి విక్రమార్క..!

- మాజీ మంత్రి కేటీఆర్, నారా లోకేష్‌ని కలిశారు అనేది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభ్యంతరం
- స్పందించిన కేటీఆర్ తాను కలవలేదని కలిస్తే తప్పేంటని ప్రశ్నించారు
- తాజాగా శుక్రవారం బనకచర్లపై మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యలు
- శనివారం డీసీఎం భట్టి విక్రమార్క చాలా సీరియస్ అయ్యారు
- అసలు కేటీఆర్, లోకేష్ మధ్య ఏం చర్చ జరిగిందో తేలాలి అన్నారు
- కేటీఆర్ చెప్పడం వల్లే.. లోకేష్ వ్యాఖ్యలు చేశారని అన్నారు
- ఇలా.. తెలంగాణలో కూడా నారా లోకేష్ ప్రస్తావన ఎక్కువైపోయింది




అసలు సమస్యేంటి? బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడాలన్నది తెలంగాణ ప్రభుత్వ వాదన. కేంద్రం ఆల్రెడీ బ్రేక్ వేసింది. తద్వారా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించినట్లైంది. ఇక ఏపీ పాలకులు ఎన్ని మాటలు మాట్లాడినా వాటికి అంతగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన పనేముంది? ముఖ్యంగా నారా లోకేష్ మాటల్ని అంత సీరియస్‌గా తీసుకోవాలా? ఆయనకు అంత ప్రాధాన్యం ఇవ్వాలా? అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.

ఎప్పుడూ లేనిది భట్టి విక్రమార్క.. ఈ స్థాయిలో లోకేష్‌పై విరుచుకుపడటం వెనక.. చరిత్రే కారణం అనే విశ్లేషణలు వస్తున్నాయి. తెలంగాణ ఏర్పడక ముందు ఆంధ్రా పాలకులు తెలంగాణకు పెద్దగా చేసిందేమీ లేదు. నీళ్లు, నియామకాలు, నిధుల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నది వాస్తవం. ఆ ఆగ్రహం నుంచి వచ్చిన ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం. ఐతే.. సొంత రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా.. ఏపీ పాలకులు.. అప్పుడప్పుడూ.. తెలంగాణపై ఆధిపత్యం చూపేందుకు ప్రయత్నిస్తూ ఉండటంతో.. దాన్ని తట్టుకోలేని పరిస్థితి తెలంగాణ పాలకులలో ఉంటోంది. అందుకే భట్టి విక్రమార్క ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారనే విశ్లేషణలు వస్తున్నాయి. ఆయన వ్యాఖ్యల్లో ఆ భావోద్వేగం కూడా కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు.

బనకచర్ల సరైనదే అయితే.. కేంద్రం దాన్ని ఆపేది కాదు. కాబట్టి.. ఏపీ పాలకులు.. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని సరిచేసుకోవాలి. తెలంగాణ పాలకులతో కలిసి.. మాట్లాడాలి. చర్చించాలి. చర్చలతో సమస్యల్ని పరిష్కరించుకోవాలి. అంతేగానీ.. ఎవరికి నచ్చినట్లు వారు వ్యాఖ్యలు చేసేస్తే.. అవి మరిన్ని వివాదాలకు దారితీస్తాయే తప్ప.. ఫలితాలు ఇవ్వవు అని విశ్లేషకులు చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలూ కలిసి సాగుతున్నారు.

నేతల్లో కూడా అదే భావన ఉంది. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేతలందరిపైనా ఉంటుంది. ఎవరు దురుసుగా, దూకుడుగా మాట్లాడినా.. రెండో రాష్ట్ర నేతలు దాన్ని సహించే ప్రసక్తే ఉండదు. అందువల్ల బనకచర్లపై ఇప్పుడు కావాల్సింది చర్చే తప్ప సవాళ్లు, రెచ్చగొట్టే వ్యాఖ్యలూ కాదు. అందువల్ల ఏపీ పాలకులు.. తెలంగాణ పాలకులతో కలిసి.. సుహృద్భావ వాతావరణంలో ఈ అంశంపై మాట్లాడుకోవాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు



- మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా కేసులో కీలక పరిణామం
- మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు
- ఆగస్టు 21 లోపు కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని న్యాయస్థానం స్పష్టం
- ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది
- కొండా సురేఖ, ఫోన్ ట్యాపింగ్ కేసు, నటి సమంత విడాకులు వంటి అంశాలపై విమర్శలు
- రానున్న రోజుల్లో ఈ కేసు ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

కేటీఆర్ ఆరోపణలు, కొండా సురేఖ వ్యాఖ్యలు...

కొద్ది రోజుల క్రితం మంత్రి కొండా సురేఖ, ఫోన్ ట్యాపింగ్ కేసు, డ్రగ్స్ వ్యవహారం, నటి సమంత విడాకుల వివాదం వంటి సున్నితమైన అంశాలలో కేటీఆర్‌పై తీవ్రమైన, నిరాధారమైన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద దుమారాన్నే లేపాయి. తనపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, తన పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయని భావించిన కేటీఆర్, కొండా సురేఖపై నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేశారు.

**నాంపల్లి కోర్టు ఆదేశాలు...**

కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాను BNS సెక్షన్ 356 కింద పరిగణనలోకి తీసుకున్న నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు, కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. అంతేకాకుండా.. ఈ నెల 21వ తేదీలోపు నోటీసులు జారీ చేయాలని కూడా సూచించింది. ఈ కేసు విచారణ సందర్భంగా.. మంత్రి కొండా సురేఖ తరపు న్యాయవాదులు కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన ఫిర్యాదు ఊహాగానాల ఆధారంగా ఉందని, సరైన సమాచారం లేదని.. అలాగే ఫిర్యాదు చేసిన పోలీస్ స్టేషన్ పరిధి వంటి అంశాలపై అభ్యంతరాలు లేవనెత్తారు. అయితే.. కోర్టు ఈ అభ్యంతరాలను తోసిపుచ్చింది.

కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ పోగుల, కొండా సురేఖ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, పరువుకు భంగం కలిగించేలా ఉన్నాయని బలంగా వాదించారు.

ఈ వాదనలతో కోర్టు ఏకీభవించి.. కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయవచ్చని తేల్చి చెప్పింది. ఈ తీర్పు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో ఈ కేసు ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి. రాజకీయ నాయకులు పరువు నష్టం దావాలను ఎదుర్కోవడం కొత్తేమీ కానప్పటికీ.. క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశించడం అరుదైన పరిణామంగా చెప్పుకోవచ్చు.

**మంత్రి స్పందన ఇదే...**

దీనిపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. కోర్టు ఆదేశాలపై తనకు ఇంకా ఎలాంటి సమాచారం అందలేదని.. నోటీసులు అందిన తర్వాత స్పందిస్తానని కొండా సురేఖ వెల్లడించారు.

# క్రీడల్లో ప్రపంచంతో పోటీ పడదాం: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నూతన క్రీడ విధానాన్ని తీసుకొచ్చినట్లుగా ఆయన తెలిపారు. ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే కేంద్రం విధానాలకు అనుగుణంగా రాష్ట్రం ప్రణాళికలు సిద్ధం చేసిందని సీఎం స్పష్టం చేశారు.

క్రీడా పాలసీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ : హైదరాబాద్ హెచ్ఐసీసీలో తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ తొలి ఎడిషన్‌ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. మరో దశాబ్ద కాలంలో తెలంగాణ క్రీడల్లో ప్రపంచ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రగ్రామిగా తయారుచేసే సంకల్పంతో రూపొందించిన క్రీడా పాలసీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో ఈ పాలసీపై చర్చించారు. పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, అభినవ్ బింద్రా, అంజు బాబీ జార్జ్ తదితరులు క్రీడా పాలసీపై కీలక చర్చల్లో, ప్యానెల్ డిస్కషన్స్‌లో పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి : చదువుతో పాటే క్రీడల్లో పిల్లల్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఒలింపిక్ పతకాలే లక్ష్యంగా తెలంగాణ క్రీడా పాలసీ ఉందన్నారు. క్రీడా విధానం లేకే యువత డ్రగ్స్ తీసుకుని పెడధోరణి పడుతున్నారని అన్నారు. యువత చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. భారత్ బలమైన క్రీడావేదిక కావాలన్న సీఎం అందులో ప్రధానంగా తెలంగాణ ఉండాలన్నారు.

1956 ఒలింపిక్స్ క్రీడల్లో ఫుట్బాల్లో 9 మంది హైదరాబాదీలేనని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఒలింపిక్స్లో 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఒక్క బంగారు పతకం కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నూతన విధానం పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. 2026లో ఖేలో ఇండియా నిర్వహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆ పోటీలు నిర్వహించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.



# ఇక వారి పని పడదాం.. వదిలేది లేదు: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)



చర్యల పైన ఉత్కంఠ కొనసాగుతోంది. ఇదే సమయంలో మాజీ సీఎం కేసీఆర్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.

మాజీ సీఎం కేసీఆర్ పార్టీ ముఖ్య నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కీలక అంశాల పైన చర్చిస్తున్నారు. తాజాగా కాళేశ్వరం కమీషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నెల 4న జరిగే మంత్రివర్గ భేటీలో ఈ నివేదిక పైన చర్చ.. తదుపరి చర్యల పైన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇక, బీసీ రిజర్వేషన్ల పైన కేసీఆర్ కార్యాచరణ ఖరారు చేసారు. ఎమ్మెల్యేల అనర్హతపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఎమ్మెల్సీలపై కేసీఆర్ ఫోకస్ చేసారు. వారిపై కూడా సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు, అనంతర పర్యవసానాలపై కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రతి వెలువడిన తర్వాత న్యాయవాదులతో క్షుణ్ణంగా అధ్యయనం చేయించాలని కేసీఆర్ సూచించినట్లు తెలిసింది. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశించింది. దీంతో స్పీకర్ నిర్ణయం తీసుకోకతప్పదని ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి గట్టిగా పోరాడిందని కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం.

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్సీలపైనా సుప్రీంకోర్టులో కేసు వేద్దామని నిర్ణయించినట్లు సమాచారం. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని, అవసరమైతే దీనిపై సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిద్దామని కేసీఆర్ పార్టీ నేతలకు స్పష్టం చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా భారత రాష్ట్ర సమితి జయభేరి మోగిస్తుందని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో రేవంత్ డ్రామాలు: ఈటల రాజేందర్



(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు.

అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్ మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్ట బద్దత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమీషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్ట బద్దంగా 9%ష్ట్ర% సెడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడు

ఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు, బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు ఆత్మశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతాం.' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

# ఆటో డ్రైవర్‌కు పదేళ్ల జైలు శిక్ష

- రేపు కమ్ పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధించిన ఫస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ జడ్జ్
- ప్రేమ పేరుతో నిందితుడు అశోక్ వల వేసి
- సినిమాకు తీసుకెళ్లి పెళ్లి చేసుకుంటా అని నమ్మబలికి బలవంతంగా శారీరక దాడి




**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేప్ కమ్ పోక్సో కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధించిన రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ లోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్ట్ జడ్జ్ క్రైమ్ నెంబర్ 575 / 2017 సెక్షన్ 417,366,376 ఐపిసి %డ% ఎస్ ఇ సి 3 ఆర్/ డబ్ల్యూ 4 ఆఫ్ పోక్సో యాక్ట్ ( ఎస్ సి నెం 436/ 2019 ) కేసులో తీర్పు ఇవ్వడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2017 జులై లో 17 ఏళ్ల విద్యార్థినిపై ప్రేమ పేరుతో నిందితుడు అశోక్( 22) వృత్తిరీత్యా ఆటో రిక్షా నడుపుతూ హయత్ నగర్ నందు జీవనోపాధిని చేసుకునేవాడని అన్నారు, విద్యార్థిని వల వేసి తనను సినిమాకు తీసుకెళ్లి ఆ తర్వాత లాడ్జికి తీసుకెళ్లి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి బలవంతంగా యువతని శారీరకంగా దాడి చేసినట్లు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి న్యాయస్థానంలో సాక్షాదారాలతో దోషిని న్యాయస్థానం ముందు దోషి అని నిరూపించారు, ఈ కేసును మొదట దర్యాప్తు అధికారి సిఐపిజే నరేందర్ గౌడ్ ( ప్రస్తుతం ఏసీపీ తూప్రాన్ మెదక్ ) రెండవ దర్యాప్తు అధికారి సిఐపి కె సతీష్ కుమార్ ( ప్రస్తుత ఇంటెలిజెన్స్) దర్యాప్తు చేసినట్టు, ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీమతి బి సునీత,డి రఘు తో పాటు శ్రీమతి శోభారాణి వాదనలు వినిపించారు, హయత్ నగర్ పోలీస్ సిబ్బంది సి డి ఓ లు లైసెన్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది ఈ కేస్ విజయంవంతం కావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ తీర్పు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ పర్యవేక్షణలో ఉన్నతాధికారుల మార్గ దర్శకత్వంలో ఈ కేసును చేదించడం జరిగిందని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం
03.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## డివిజన్ అభివృద్ధికి తనవంతు సహకారాలు ఉంటుంది



కూకట్ పల్లి, విశాలభారతి: ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల, బస్తీలకు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని ఉజ్జయిని మహంకాళి నగర్ అసోసియేషన్ ఆఫీస్ అభివృద్ధి కోసం 50 వేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో డివిజన్ల వారీగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని,డివిజన్ అభివృద్ధి విషయంలో తన వంతు పాత్ర ఉంటుందని ఈ సందర్భంగా అనీల్ రెడ్డి తెలిపారు.



## డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**నాచారం, విశాలభారతి:**
ఉప్పల్ నియోజకవర్గంనాచారం డివిజన్ లోశ్రీ రాఘవేంద్ర నగర్ లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది. సుమారు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన చిన్న సైజు డ్రైనేజీ పైపులైన్ లు జరిగిన గృహ అవసరాలకు సరిపోకపోవడంతో నూతన ఒక అడుగు సైజు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాగానే సిమెంట్ రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ వర్క్ ఇన్స్పెక్టర్ శివ , బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, సంఘం యాదగిరి, మక్తాల శేఖర్ గౌడ్, కిట్టు, మరియు దేవేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటరెడ్డి, యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**ఉప్పల్, విశాలభారతి:**
విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రామంతపూర్ లోని స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల లో ఏర్పాటు చేసిన ఫెస్ట్ కి ముఖ్య అతిథిగా హాజరై పట్టాలను అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కంచర్ల సోమిరెడ్డి, పిల్లి నాగరాజు, గుడి మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య లక్ష్మీ, తల్లిపాల వారత్సవాలు

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని చిన్నమడూర్, సెక్టర్ లోని అప్పిరెడ్డిపల్లి సీతారాంపురం, చౌడూరు, ధరావత్ తండా, నిర్మాల, గ్రామాలలో అంగన్వాడి కేంద్ర ప్రాంతాలలో శనివారం అంతర్జాతీయ తల్లిపాల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య లక్ష్మి తల్లిపాల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ, పుట్టినప్పటి నుండి పిల్లలకు తల్లిపాలు ఎంతో పోషక పదార్థాలతో సమానం కాబట్టి తప్పకుండా తల్లిపాలు పట్టించాలి, ఆరు నెలల నుండి చిరుధాన్యాల ఆహారం ఇవ్వాలి, గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం, చిరుధాన్యాలు పరిశుభ్రతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశాలు, మరియు గర్భిణీ, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, మరియు పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర ఓబీసీ మోర్చా వారి ఆధ్వర్యంలో బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, మరియు నాయకులు నరసింహ, సూర్య నాయక్ , ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయురాలి బదిలీ నిలిపివేయాలి

**తిరుమలగిరి, విశాలభారతి:**
మండలం తొండ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలి బదిలీ ని నిలిపి వేయాలని పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల విద్యార్థుల తల్లి తండ్రులు యం. ఈ. ఓ శాంతయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు అందరూ ఐక్యమై పాఠశాలకు కొత్తగా 40 మంది విద్యార్థులను చేర్పించమని, ఇక్కడి నుండి ఉపాద్యురాలిని బదిలీ చేసినట్లయితే పాఠశాల విద్యార్థుల సంఖ్య దెబ్బ తింటుందని, అభివృద్ధి కోసం ప్రయత్నం చేసిన మేము ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాక, పాఠశాల విద్యార్థులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనవలసి వస్తున్నందున అధికారులు ఆలోచన చేసి బదిలీ నిలిపోయేయాలన్నారు. కార్యక్రమంలో జి నరేష్, నవీన్, మల్లికార్జున్, రవీందర్ ,వెంకటేష్ సోమలింగం లింగయ్య పాల్గొన్నారు.

# యువ పట్టభద్రులు సేవ చేయాలి

- 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'తో అన్నదాతలకు ఎంతో ఉపయోగం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం బహుముఖాలుగా విస్తరించడం చాలా గర్వకారణమని గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లకు దీటుగా పనిచేస్తూ వ్యవసాయ విశ్వవిద్యాలయం తన ప్రయాణాన్ని సాగిస్తుందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇటీవల బి జెటిఏయు సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా స్మార్ట్, డిజిటల్ వ్యవసాయాల పరిశోధనలకు పెద్దపీట వేస్తూ ఎస్బిఐ ఫౌండేషన్ సహకారంతో అరిసా ల్యాబ్ ని యూనివర్సిటీ లో ఏర్పాటు చేస్తుందన్నారు. భవిష్యత్తులో విశ్వవిద్యాలయం దేశంలో తొలి పది స్థానాల్లో నిలవనుందని గవర్నర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ 55వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. యూనివర్సిటీ విద్యార్థులు నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం, 'ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు' కార్యక్రమాల వల్ల రైతాంగానికి చాలా మేలు జరిగిందని వివరించారు. వాతావరణమార్పులు, మార్కెటింగ్ తదితర సవాళ్లకు అనుగుణంగా శాస్త్రవేత్తలు కొత్త పరిష్కారాలు చూపించాలన్నారు. యువతకి, మహిళలకి ఉపాధి కల్పించడంతోపాటు పేదరికం రూపుమాపి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో వ్యవసాయానిది ప్రధాన పాత్ర అన్నారు. యువ పట్టభద్రులు రైతులకు నిరంతర సేవలందిస్తూ వారి సాగుని లాభసాటిగా చేసేందుకు కృషి చేయాలని గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి శ్రీ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు.

2021- 2022 మధ్య ఉత్తీర్ణులైన 844 మంది యూ జి,పీజీ, పిహెచ్డి విద్యార్థులకి విశ్వవిద్యాలయ కులపతి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పతకాలు ప్రధానం చేశారు. విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తోడ్పాటుతో విశ్వవిద్యాలయాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని జానయ్య వివరించారు. కార్యక్రమంలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్, డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ స్నాతకోత్సవ ప్రసంగం చేశారు. విశ్వవిద్యాలయంలో చదివిన ఎందరో వ్యక్తులు నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ స్థానాల్లో ఉండి దేశానికి, రైతాంగానికి సేవలు అందిస్తున్నారన్నారు. ఒకనాడు ఆహార కొరత ఎదుర్కొన్న దేశం నేడు ఆహార ధాన్యాల మిగులు స్థాయికి చేరుకుందని జాట్ అన్నారు. ఈ సందర్భంగా పీజీ, పీహెచ్డీ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభగల కనపరిచిన 20 మంది విద్యార్థులకు 30 బంగారు పతకాలు అందజేశారు. స్నాతకోత్సవంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సి హెచ్ విద్యాసాగర్, విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు, విశ్వవిద్యాలయ అధికారులు, పూర్వ ఉపకులపతులు, రిజిస్ట్రార్ లు, ఐకార్ సంస్థల ప్రతినిధులు,అధికారులు వివిధ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఓ గొప్ప వరం

**కీసర, విశాలభారతి:**
కీసర మాజీ సింగిల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మ రెడ్డికి శనివారం సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్.ఇటీవల గుర్రం లక్ష్మ రెడ్డి ఆరోగ్యం బాగా లేకుండే తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న తోటకూర వజ్రేష్ యాదవ్ చికిత్స కొరకు ఎల్ ఓ సి కి అలాగే చికిత్స అనంతరం సి ఎం రిలీఫ్ ఫండ్ కి సిఫార్సు చేయడం జరిగింది.ఈ సంధర్బంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ సి ఎం రిలీఫ్ ఫండ్ ప్రతి ఒక్క నిరుపేదకు ఎంతో అండ అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన లక్ష ముప్పై వేల రూపాయలు చెక్కు లక్ష్మ రెడ్డి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,కోళ్ల కృష్ణ యాదవ్ కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ం రెడ్డి,సీనియర్ నాయకుడు,మచ్చాని జంగయ్య యాదవ్,నాగారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,బండారి మల్లేష్ యాదవ్,తటాకం అభిలాష్,చర్లపల్లి కృష్ణారెడ్డి, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్, పోచబోయిన రాజు యాదవ్, కీసర గుట్ట ట్రస్ట్ సభ్యుడు,ప్రవీణ్ ముదిరాజ్,మచ్చాని శ్రీశైలం యాదవ్,ముద్దం మల్లేష్ యాదవ్,దయానంద్ గౌడ్, కుమ్మరి కృష్ణ,పోచబోయిన శ్రీశైలం యాదవ్,మెట్టు అంజయ్య యాదవ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలు తల్లితోపాటు ఇద్దరు పిల్లలు అదృశ్యం



**మేడిపల్లి, విశాలభారతి:**
కుటుంబ కలహాలతో తల్లి ఇద్దరు పిల్లలు కనబడకుండా పోయిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేకల రాశి (26), తొమ్మిది సంవత్సరాల క్రితం మేకల రాజు ని ప్రేమ వివాహం చేసుకుని శ్రీనివాస నగర్, బోడుప్పల్ లో నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, భవ్య (8),దివ్య (5). రాశి ఓ మెడికల్ షాప్ లో పనిచేస్తుంది. జులై 27న రాత్రి భార్య, భర్తలు కుటుంబ విషయంలో గొడవ జరిగింది. మరుసటి రోజు ఆమె జాబ్ కని చెప్పి పిల్లలను తీసుకుని వెళ్లి ఇప్పటికి తిరిగి రాలేదు. ఈ విషయం పై మేకల రాశి తమ్ముడు ఏనుగు రాహుల్ మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, వీరు ఎక్కడైనా కనిపిస్తే మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని సీఐ గోవింద రెడ్డి తెలిపారు.



## కార్మికులకు సంరక్షణ కిట్లు పంపిణీ చేసిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హాయత్ నగర్ డివిజన్లోని కమలానగర్ కమ్యూనిటీ హాల్, శారదా నగర్ కమ్యూనిటీ హాల్,వాుడా సాయి కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో ప్రధాన భూమికను పారిశుధ్య కార్మికులు పోషిస్తారని వారి ఆరోగ్య పరిరక్షణనే ధ్యేయంగా ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాల కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు, డివిజన్లో పారిశుధ్య కార్మికులు తమ విధులను నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించకూడదని మీకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకు రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి ఇ నీలిమ, ఎస్ ఎస్ చంద్ర శేఖర్, పి ఓ బలరాం,రాజు, శానిటేషన్ సూపర్వై సోర్ల మధు, శ్రవణ్, రాజ్ కుమార్, వివిధ కాలని సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో ముందస్తు స్నేహితుల దినోత్సవం

మండలం సింగరాజు పల్లి గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా స్నేహితుల దినోత్సవ వేడుకలు. ప్రధానోపా ధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లల మధ్య ఎలాంటి రక్త సంబంధం లేకపోయినా కులమతాల ప్రసక్తి లేకుండా, కష్టం, సుఖం, మంచి, చెడు, ఆరోగ్యానికి బలం చేకూర్చేది, మరియు ఆపద సమయంలో ఆదుకునే అపురూప సంబంధమే స్నేహమని, స్నేహితులని తెలియచేస్తూ వివరించడం జరిగింది. అనంతరం ఒకరికి ఒకరు స్నేహితుల బ్యాడ్జి ధరించి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు మాధవి, చైతన్య, సునీత, శ్రావణి సోమలక్ష్మి పాల్గొన్నారు.

- దేవరుప్పుల, విశాలభారతి

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం
03.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com






# బాలానగర్ సీఐ చొరవ

# పంపిణీ నర్సింహ్మా రెడ్డి

**కూకట్ పల్లి, విశాలభారతి:**
చదువుల ఒత్తిడిని తట్టుకోలేక పాఠశాల నుంచి పారిపోయిన ఓ 12 ఏళ్ల బాలికను బాలానగర్ సీఐ నర్సింహా రాజు రక్షించి, ఆమె తల్లికి అప్పగించారు. ఈ సంఘటన శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ చెరుకుపల్లి కాలనీకి చెందిన శివారెడ్డి, నాగలక్ష్మి దంపతుల కుమార్తె చంద్రిక (12), లిటిల్ స్కాలర్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతోంది. శనివారం ఉదయం తల్లిదండ్రులు పనికి వెళ్లగా, చంద్రిక స్కూల్‌కు బయలుదేరింది. అయితే, సరిగా మార్కులు రావడం లేదని ఉపాధ్యాయులు మందలించడంతో మనస్తాపం చెందిన బాలిక, స్కూల్‌కు వెళ్లకుండా ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న సీఐ నర్సింహా రాజు ఫుట్‌పాత్‌పై రోదిస్తూ వెళ్తున్న బాలికను గమనించి ఆపారు. ఆమెతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బాలిక తల్లి నాగలక్ష్మిని పిలిపించి, బాలికకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లికి అప్పగించారు. సీఐ నర్సింహా రాజు సమయస్ఫూర్తితో వ్యవహరించడంపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి విడుదల చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- పీఎం కిసాన్ పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలు వివరించిన మంత్రి
- హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని ప్రధానమంత్రి కిసాన్ సమాన నిధి 20వ విడత 9.7 కోట్ల రైతులకు నరేంద్ర మోదీ చేతుల మీదుగా శనివారం రూ.20,500 కోట్లు విడుదల చేసిన సందర్భంగా కేంద్ర గనుల బొగ్గుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఎంపీ భూర నర్సయ్య గౌడ్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి తో కలిసి రైతులకు కిసాన్ సమ్మర్ నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పీఎం కిసాన్ పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలు, దేశీయ వ్యవసాయాభివృద్ధిలో కిసాన్ సామాన్ నిధి పాత్ర గురించి రైతులకు వివరించారు. 2019లో ప్రారంభమైన ఈ కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష లబ్ధి పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.3.69 లక్షల కోట్లు రైతుల ఖాతాలలో జమ చేయబడి, 19 విడతలలో విజయవంతంగా అమలైనట్లు పేర్కొన్నారు. ఈ పథకం లక్షలాది రైతులకు ఆర్థిక బలాన్ని అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. దేశంలో ఇటీవల జరిగిన అనేక సంఘటనలపై బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఉగ్రవాదం, ఆపరేషన్ సింధూర్, పొదుపు సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సంక్షేమం కోసం దేశంలో రైతాంగ సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికోసం, మన దేశం దినదిన అభివృద్ధి చెందుతుంటే కొన్ని దేశాలు సహించలేకపోతున్నాయని వెనుకబడిన దేశం అని అలాంటి పేద దేశం ఈ విధంగా అభివృద్ధి చెందడం ఏమిటని ఇతర అనేక దేశాలు ప్రశ్నించుకుంటున్నాయని అన్నారు.

భారతదేశ రానున్న రోజుల్లో రోజుల్లో ప్రపంచంలో మూడవ ఆర్థిక అతిపెద్ద దేశంగా అవతరించబోతుందని ఎందుకు అనుగుణంగా భారతీయులంతా నాల్గవ ఆర్థిక అతిపెద్ద దేశంగా ఉందని ప్రధాని మోడీ చెప్పిన విధంగా నాలుగవ స్థానం నుంచి ఒక స్థానం ముందుకు వచ్చి మూడవ ఆర్థిక అతిపెద్ద దేశంగా ఉండబోతుందన్నారు. మన దేశం దినదిన అభివృద్ధి చెందుతుంటే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంటే కొన్ని దేశాలు సహించలేకపోతున్నాయని భారత్ వెనుకబడిన దేశం అని అలాంటి పేద దేశం ఈ విధంగా అభివృద్ధి చెందడం ఏమిటని ఇతర అనేక దేశాలు ప్రశ్నించుకుంటున్నాయని అన్నారు. భారతదేశం ఎప్పుడు కూడా అప్పుల కోసం రావాలని అనుకుంటాయని అన్నారు.

జాతీయ రహదారులు, ప్రధానమంత్రి సడక్ యోజన, రైతుల సంక్షేమం, పొదుపు సంఘాల సంక్షేమం తీసుకున్న, గ్రామాల అభివృద్ధి తీసుకున్న చివరకు రక్షణ రంగం, సైనిక శక్తి సైతం ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ సై అంటే సై అనేలా దేశం ముందుకెళ్తూ ఉంటే అభివృద్ధి చెందిన దేశాలు సహించలేకపోతున్నాయన్నారు. భారతదేశం ఎప్పుడు కూడా తమ దగ్గరికి అప్పుల కోసం రావాలని, రక్షణ సహాయంకోసమా రావాలని ఆరోగ్య సదుపాయాల కోసం భారతదేశం ఎప్పుడు కూడా తమ ముందు చెయ్యి చాచి నిలబడాలని అభివృద్ధి చెందిన దేశాలు అనుకుంటున్నాయని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ వి. కె.సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి ఉషా , సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, ఆర్డిఓ అనంతరెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, మాజీ ఎంపీపీ కొప్పుప్ప సుకన్య భాష, తహశీల్దార్ అయ్యప్ప, గడ్డ మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి , బిజెపి శ్రేణులు , రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కిట్లు

# పంపిణీ నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**
మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో GHMC పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య రక్షణ కిట్ల పంపిణీ GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ చేసిన అనంతరం వాకర్ అవసరాల దృష్ట్యా సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఈ కిట్లలో ప్రధానంగా హ్యాండ్ గ్లోవ్స్,మాస్కులు,శానిటైజర్లు బూట్లు మరియు మొదలైన ఆరోగ్య పరిరక్షణ పరికరాలు,
ఈ కిట్ల ద్వారా కార్మికులు రోజువారీ పని సందర్భంలో ఎదురయ్యే ఆరోగ్యపరమైన ప్రమాదాల నుంచి రక్షించబడతారని పరిశుభ్రతను నిరంతరం అందించే వీరి కృషిని గౌరవించే దిశగా ఈ చర్య చేపట్టడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ %ణజు% కనకయ్య, శానిటేషన్ DE నీలిమ, జవాన్ శ్రీనివాసరావు పరిసర కాలనీవాసులు శేఖర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వేమా రెడ్డి, కృష్ణ రాజేశ్వర్ రెడ్డి మరియు బిజెపి నాయకులు నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానదిలో కొట్టుకుపోయిన యువకుడు



**బ్రహ్మగిరి, విశాలభారతి:**
నలుగురు మిత్రులతో కలిసి వచ్చిన యువ కుడు ఎడమ పాతాళగంగలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కృష్ణానదిలోకి జారి పోవడంతో స్థానిక మత్సకారులు కాపాడిన సంఘటన శని వారం ఉదయం 9 గంటల ప్రాంతంలో చోటు చేసుకున్నది. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఎడమ పాతాళ గంగలో జరిగింది. మత్స్యకారులు తెలిపిన వివ రాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి నలుగురు యువకులు శ్రీశైలం డ్యాం గేట్ల సందర్శనకు వచ్చారు. అనంతరం మల్లన్న దర్శనం చేసుకు నేందుకు ఎడమ పాతాళగంగ పుష్కర ఘాట్‌లో 25 సంవత్సరాల యువకుడు స్నానానికి దిగా డు. వేగంగా అలల తాకిడికి యువకుడు నీటి లోకి జారిపోయాడని మత్స్యకారులు లక్ష్మయ్య, గోపాల్, మల్లి పేర్కొన్నారు. నీటిలో కొట్టుకుపో తున్న యువకుడిని గమనించి తాము పుట్టిలో వెళ్లి రక్షించి ఒడ్డుకు చేర్చామన్నారు. కాగా, ఎడ మ పాతాళగంగ పుష్కర ఘాట్ వద్ద పోలీసుల భద్రత కొరవడిందని స్థానికులు ఆరోపి స్తున్నారు.

# మహా ధర్నా కార్యక్రమానికి బయలుదేరిన బిజెపి నాయకులు

- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని కోరిన పిల్లి శ్రీనివాస్ యాదవ్



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మహా ధర్నా హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర, కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నా కార్యక్రమం లో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాపయ్య గౌడ్

మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భాగంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని నినదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ బిజెపి సీనియర్ నాయకులు బి ఎస్ పాపయ్య గౌడ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవారిక సభ్యుడు గూడెపు మధు గౌడ్ , బీజేపీ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ , బీజేవైఎం నాయకులు కట్ట సాయి కిరణ్ గౌడ్, చెవుల శ్రీహరితోపాటు పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ బిజెపి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఒక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న భర్తను ఒక గదిలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న భార్య ఈ ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శిరీష, వేణు కుమార్ దంపతులు ఐదార్షా కోర్ట్ లోని బాలాజీ నగర్ కాలనీలో గత కొంతకాలంగా నివాసం ఉంటు జీవనం కొనసాగిస్తున్నారు. వీరిది ప్రేమ వివాహం కావడం విశేషం వీరు పెద్దల సమక్షంలోను మరొకసారి పెళ్లి చేసుకున్నారు వీరికి ఒక బాబు కూడా ఉన్నాడు. వేణు కుమార్ ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు భార్య భర్తల మధ్య గొడవలు రావడంతో మనస్థాపనికి గురైన వేణు కుమార్ గత నాలుగు సంవత్సరాల నుండి వేరుగా ఉంటూ మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. వేణు కుమార్ మాధవి నగర్ లో మరో మహిళతో మకాం.ఈ విషయం తెలుసుకున్న శిరీష తన భర్త బండారాన్ని ఎలాగైనా బయటపెట్టాలని ఉద్దేశంతో వాళ్ళిద్దరూ కలిసి ఉన్న గదికి వెళ్లి రెడ్ హ్యాండెడ్ గా వాళ్ళిద్దరినీ శిరీష మరియు వారి బంధువులు కలిసి పట్టుకొని దేహశుద్ధి చేశారు అనంతరం పోలీసులకు అప్పచెప్పారు తనకు తన కుమారుడికి న్యాయం చేయాలని శిరీష పోలీసులకు విన్నవించింది.

# కోకాపేట జ్రేష్ఠ విల్లాస్ లో ఉద్రిక్తత

- అద్దెదారులపై సొసైటీ సభ్యుల దౌర్జన్యం
- పోలీసులకు ఫిర్యాదు




**రాజేంద్రనగర్, విశాలభారతి:**
నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట జ్రేష్ఠ విలాస్ లో శనివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. విల్లాస్ లో అద్దెకుంటున్న వారిపై సొసైటీ సభ్యులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. బౌన్సర్లు రంగంలోకి దిగారు. బిల్డర్ కు, ల్యాండ్ ఓనర్స్ మధ్య టెనెంట్స్ కు ఇబ్బంది పెట్టడం సొసైటీ సభ్యులకు తగదని ఈ సందర్భంగా అద్దెకుంటున్న వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దెదారులను బెదిరిస్తూ, ప్రైవేట్ బౌన్సర్లతో అడ్డుకుంటున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈక్రమంలో జరిగిన వాగ్వాదం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఓ విల్లాలో నివసించే దేశ్ కాంత్ రెడ్డి తన ఇంటికి తరచు పవర్ కట్ చేయడం, పని మనుషులను ఇంట్లోకి రాకుండా గేటు వద్ద అడ్డుకోవడం తదితర అంశాలపై సొసైటీ సభ్యులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సొసైటీ నాయకుడు విక్రాంత్, దేశ్ కాంత్ రెడ్డిపై ఆయనను అసభ్య పదజాలంతో దూషించి దాడికి యత్నించినట్లు బాధితుడు ఆరోపించారు. విల్లాస్ లో కమర్షియల్ మీటర్లు ఉండాల్సిన చోట రెసిడెన్షియల్ మీటర్లు పెట్టి, పెద్ద ఎత్తున విద్యుత్ దొంగతనానికి పాల్పడుతున్నారని, దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం గండి పడుతుందని స్థానికులు ఆరోపించారు. కోల్పోతోందని ఆరోపణలు ఉన్నాయి. అనంతరం ఇరు వర్గాల వారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. అద్దెదారు దేశ్ కాంత్ రెడ్డి తమకు న్యాయం చేయాలని మీడియా ఎదుట విజ్ఞప్తి చేశారు. విలాస్ కు సంబంధించి సొసైటీ సభ్యుల ఆగడాలు పెరిగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఇరు వర్గాలు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# గ్రామాలలో ప్రజల సమస్యలు పరిష్కరించండి



**వాజేడు, విశాలభారతి:**
మండల పరిధి గ్రామపంచాయతీలలో కనీస సమస్యలు పరిష్కరించండి అంటూ సిపిఎం పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల రఘుపతి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. వాజేడు మండలం ధర్మారం, చింతూరు, అయ్యవారిపేట, మరియు పలు గ్రామపంచాయతీ పరిధి గ్రామాలలో కనీసం పారిశుద్ధ్య పనులు కూడా నిర్వహించడం లేదని, చింతూరు గ్రామపంచాయతీ కొరకల్ గ్రామం నుండి భువనపల్లి గ్రామంలోకి వెళ్ళుటకు కనీసం రోడ్డు సౌకర్యం లేక రైతులు గ్రామ ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు . గ్రామాలలో డ్రైనేజీలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు రోడ్డు పై మురికి నీరు, వ్యర్థ పదార్థాలు చేరటంతో ప్రజలు అనారోగ్యానికి గురైతున్నారు . వాజేడు మండల కేంద్రం నుండి పేరూరు గ్రామానికి కనీసం బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు అనారోగ్య పరిస్థితుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. ప్రజల కనీస సమస్యలు పరిష్కరించని యెడల ఆగస్టు 6వ తారీక నుండి గ్రామపంచాయతీల ముందు ధర్నా ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ వాజేడు మండల కమిటీ సభ్యులు గార సదక్రిన్, బలుసుపాటి నరేష్, గౌరారపు చంద్రశేఖర్, టింగ పగిడయ్య, బోట ముకుందరావు, విజయ్ లాలయ్య సమ్మయ్య వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.